
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
7 సెప్టెంబర్ 2025



# గంగమ్మ ఒడికి గణపయ్య

## బైబై గణేశా!.. ప్రశాంతంగా గణనాథుడి నిమజ్జనం






- 29 వేల మంది పోలీసులతో షిఫ్ట్‌ల వారీగా బందోబస్తు
- విగ్రహాల తరలింపుపై మండప నిర్వాహకులకు ఒత్తిడి
- పోలీసుల అతిఉత్సాహంపై నిర్వాహకుల ఆగ్రహం
- కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీపీ నిఘా



సిటీబ్యూరో, సెప్టెంబర్ 6 :
హైదరాబాద్ మహానగరంలో గణేశ్ నిమజ్జనం శనివారం ప్రశాంతంగా కొనసాగింది. ఖైరతాబాద్ బడా గణేశ్, బాలాపూర్ వినాయకుడి నిమజ్జనాలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి. 29 వేల మంది పోలీసులు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహించగా, బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీపీ సీవీ ఆనంద్ సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఎన్టీఆర్ మార్గ్, హుస్సేన్‌సాగర్ వద్ద 3 వేల మంది పోలీసులు, 3200 మంది ట్రాఫిక్ సిబ్బంది విధుల్లో ఉన్నారు. విగ్రహ తరలింపు వాహనాలకు క్యూఆర్ కోడ్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు రంగు స్టిక్కర్లు కేటాయించారు. 250 సీసీ కెమెరాలు, 9 డ్రోన్లతో నిఘా నిర్వహించారు. ఖైరతాబాద్ బడా గణేశ్ విగ్రహాన్ని శుక్రవారం కమిటీ నిర్వాహకులతో కలిసి ప్రణాళిక రూపొందించి, శనివారం ఉదయం 7:41 గంటలకు శోభాయాత్ర ప్రారంభమై, మధ్యాహ్నం 1:45 గంటలకు నిమజ్జనం పూర్తయింది. బాలాపూర్ వినాయకుడు కూడా చార్మినార్ దాటి సాయంత్రం వరకు నిమజ్జనం పూర్తి చేశారు. డీసీపీ స్నేహమెహ్రా నేతృత్వంలో బాలాపూర్ గణేశ్ విగ్రహం వేగంగా తరలించబడింది. అయితే, పోలీసులు వేగవంతమైన నిమజ్జనంపై దృష్టి సారించడంతో మండప నిర్వాహకులపై ఒత్తిడి చేశారు. కొందరు నిర్వాహకులు పోలీసుల అత్యుత్సాహంపై, ముందుగా నిర్ణయించిన రూట్‌లను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడి, రూట్ మార్పుల వల్ల గందరగోళం నెలకొంది. శనివారం రాత్రి నిమజ్జన కార్యక్రమం ఊపందుకుంది. చార్మినార్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు, సౌత్‌వెస్ట్ జోన్ నుంచి మొజంజాహి మార్కెట్ వరకు విగ్రహాలు బారులు తీరాయి. అయితే, బడంగ్‌పేటలో శోభాయాత్ర సమయంలో క్రేన్ ఢీకొనడంతో పోరంకి రోజా శివ ప్రసాద్ బాబు (62) మృతి చెందాడు. ఈ ఘటనపై మీర్‌పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పోచారం మున్సిపాలిటీలో వన్ మంత్ర యోగా, వెల్నెస్ అకాడమీ ప్రారంభం




**ఘట్కేసర్ సెప్టెంబర్, 06 (జనం సాక్షి):**
పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ సాయి నగర్ కాలనీలోని యూరో కిడ్స్ స్కూల్ సమీపంలో యోగా గురువు రమ్య చక్రవర్తి వన్ మంత్ర యోగా, వెల్నెస్ అకాడమీని మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమ్య చక్రవర్తి మాట్లాడుతూ, టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. గత 18 సంవత్సరాలుగా యోగా అభ్యాసం చేస్తున్నానని, ఎంత అనుభవం ఉన్నా నిరంతరం విద్యార్థిగా నేర్చుకుంటూ ఉంటానని చెప్పారు. తన యోగా ప్రయాణం కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, 300 మంది శిక్షకులతో కలిసి 3,000 మంది శిక్షణార్థులకు అంతర్జాలం ద్వారా శిక్షణ ఇచ్చానని తెలిపారు. సైవా సంస్థ నుంచి సౌత్ ఇండియన్ ఉమెన్స్ ఎచివర్స్ అవార్డు అందుకున్న రమ్య, మహిళలకు యోగా ద్వారా సాధికారత కల్పించి, వారిని శిక్షకులుగా తీర్చిదిద్ది, జీవితంలో స్థిరపడేలా కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కేరళ, బెంగళూరు, రిషీకేశ్ వంటి ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు, ఇప్పుడు ఈ యోగా కేంద్రం ప్రపంచవ్యాప్తంగా ఒక కేంద్రంగా మారుతుందని, వసుధైక కుటుంబంగా అవతరిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో పీసీఓడీ, పీసీఓఎస్, థైరాయిడ్, మైగ్రేన్, సైనసిటిస్, బరువు తగ్గడం, హార్మోన్ల అసమతుల్యత, వంధ్యత్వం, మధుమేహం, నిద్రలేమి, ఆస్తమా, మలబద్ధకం, ఒత్తిడి నిర్వహణ, గర్భధారణ యోగా, లామేజ్ టెక్నిక్, ఊబకాయం వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ఆత్రం, తిరుమలరావు, యోగా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



7

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కాంగ్రెస్‌పై బీజేపీ నేత ఆకుల శివకుమార్ హెచ్చరిక
ఆరోపణలు చేసే ముందు ముందు వెనక ఆలోచించాలని సూచన



## అడవి పందుల వల్ల పంటలకు నష్టం

7

- సహజ, రసాయన రిపెల్లెంట్ల వాడకం
- సాంప్రదాయ పద్ధతులతో నష్ట నివారణ
- ఫెన్సింగ్ మరియు సరిహద్దు పంటల ఏర్పాటు
- శబ్దం మరియు కాంతి పరికరాల వినియోగం
- సమూహ ఫెన్సింగ్ మరియు ఇతర సహజ చర్యలు

## వేలం పాటలో 45 వేల రూపాయలు

### పలికిన లంబోదరుడి లడ్డు



**యాచారం, సెప్టెంబర్ 06(జనంసాక్షి):** యాచారం మండల కేంద్రం లోని హనుమాన్ దేవాలయం లో హనుమాన్ యూత్ అధ్యర్యంలో ప్రతిష్టించిన గణేష్ నిమజ్జనం భక్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. నవరాత్రులు నిత్య పూజలు అందుకున్న వినాయకునికి పెద్ద ఎత్తున వీడ్కోలు పలికారు. ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి బృందం చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లడ్డు వేలంపాట నిర్వహించగా గ్రామ మాజీ సర్పంచ్ తేరేటి యాదయ్య 45 వేల రూపాయల కు గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆట, పాటలతో శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుతరాజు నాగరాజు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

### ఎంపీడీవో ఉషశ్రీ



**కొడంగల్ ,సెప్టెంబర్ 06(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము నోటిఫికెషను ద్వారా వార్డులవారిగా సిద్ధము చేయబడిన ముసాయిదా ఎంపీటీసీ, జడ్పీటిసి ఓటర్ల జాబితాను ముసాయిదా పోలింగ్ స్టేషన్ ల జాబితాను శనివారం సంభందిత గ్రామ పంచాయతీ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో నోటీసు బోర్డుపై ప్రచూరించి ప్రజలకు అందుబాటులో ప్రచారించడమైనదని ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా,ముసాయిదా పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వున్నచో తెలుపుటకైతే 08/09/2025, న మధ్యాహ్నం 02.00 గంటలకు అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిదులతో, మండల స్తాయి సమావేశము ఏర్పాటు చేయనైనది తెలియజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రత్యూష, కంప్యూటర్ ఆపరేటర్ హరికృష్ణ పాల్గొన్నారు .

## షాద్ నగర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

- మోతీలాల్ నాయక్ ను హౌస్ అరెస్ట్ చేసిన జిల్లేడు చౌదరిగూడ పోలీసులు



**జిల్లేడు చౌదరి గూడ సెప్టెంబర్ 7(జనంసాక్షి):** శనివారం రోజు షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టులో కేసు వేశారు.ఈ నేపథ్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారని అనుమానంతో శనివారంరోజు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు నేనావత్ మోతిలాల్ నాయక్ నీ జిల్లేడు చౌదరిగూడ పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. జిల్లెడ్ చౌదరిగూడ పోలీసులు మంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామ్యామని మోతిలాల్ నాయక్ అన్నారు ఎస్టీ జాబితాలో నుండి లంబాడి, సుగాలి, బంజారా లను తొలగించాలని ప్రయత్నం జరుగుతుంటె అలాంటప్పుడు మాకు ప్రశ్నించే హక్కు లేదా మంత్రిని అనీ ప్రశ్నించారు.వినతి పత్రాలు ఈయడానికి కూడా లంబాడీలు పనికిరారా అని మండిపడ్డారు. ఎందుకంత హడావుడి మంత్రి ప్రజల మనిషి కారా ప్రజలను కలవర అని అన్నారు.

# కొందుర్గులో భయం భయం



**కొందుర్గు సెప్టెంబర్ 06(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని పెండ్యాల శ్రీ లక్ష్మి నర సింహ స్వామి దేవాలయం సమీపంలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గ్రామంలోకి ఆలయానికి వెళ్లే రోడ్డు పక్కన ఓ బహిరంగ ప్రదేశంలో భయం కరంగా అక్కడ గుర్తుతెలి యని వ్యక్తులు రాత్రి క్షుద్రపూజలు చేసిన ట్టుగా తెలుస్తోంది. ఘటనా స్థలంలో కుంకుమ, పసుపు, నిమ్మకాయలు పేర్చి, కోడిని కోసి, తాళిబొట్టు, మెట్టెలతో వదిలిపెట్టిన ఆనవాళ్లు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఘటన స్థలంలో ముగ్గులు వేసి క్షుద్ర పూజలు చేసినట్లుగా ఆనవా ళ్లతో పాటు.. దాని చుట్టూ దుస్తులు ఉండటం చూసిన గ్రామ స్తులు భయాందోళన చెందుతు న్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని దర్యా ప్తు చేస్తున్నారు. దేవాలయానికి వెళ్లే దారిలో ఇలా క్షుద్ర పూజలు చేయ డంపై పరిసర ప్రాంతాల రైతులు పలు భయా ందోళన చెందుతు న్నారు. వ్యవసాయ పొలాలను ండి ఇంటికి రావాలన్న ఇంటినుండి దేవాల యా నికి వెల్లలన్న ఆదారి నుంచి రావాల్సి ఉం టుందని తెలిపారు. చిన్నలు పెద్దలు ప్రతిఒక్కరు అక్కడి నుండే గుడికి అక్కడి నుంచే వెళ్లాల్సి ఉం టుం దని పిల్లలకు ఏదైనా జరిగితే పరిస్థితి ఏంటని వా పోతున్నారు. ఇలాంటి క్షుద్ర పూజలు గ్రామానికి అరిష్టం చేయడానికా...? ఎవరైనా గుప్తని ధుల కోసమే ఇలా చేస్తున్నారా..? అనే అనుమానం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. అధికా రులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు మూ డనమ్మకాలకు బ యపడొద్దని ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు.



## ఆర్టీసీ సమస్యల పరిచేష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తా

- గానుగాపూర్ సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 6(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆర్టీసీలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు డిపో ఆవరణంలో తాండూరు నుండి గానుగాపూర్ కు సర్వీసును ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా 43 కొత్త బస్సులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాలు, ప్రధాన ప్రాంతాలకు బస్సు సర్వీసులను పంపిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు బస్సులో ప్రయాణం చేసి టికెట్ తీసుకున్నారు. డ్రైవర్, కండక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలు చేర్చడంతో పాటు సమయానికి బస్సులు తీసుకెళ్లే బాధ్యత మీపైనే ఉందని తెలిపారు. ఆర్టీసీకి డ్రైవర్ కండక్టర్ ప్రధానమని అన్నారు.ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ సురేష్ కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించకుంటే

### ఉద్యమం తీవ్రతరం చేస్తాం : సిపిఎం



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని అనాజిపూర్ గ్రామ సీలింగ్ రైతుల పోరాటం కొనసాగుతూనే ఉందని, ప్రభుత్వమే దీనికి పరిష్కారం చూపాలని సిపిఎం నాయకులు హెచ్చరించారు.ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్పుల నర్సింహ మాట్లాడుతూ, "సీలింగ్ రైతులు శాంతియుతంగా దీక్ష చేపట్టి ఐదవ రోజు పూర్తి చేసుకున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రైతుల పోరాటానికి సిపిఎం అండగా నిలుస్తుంది. ఎర్రజెండా నీడలో ఈ పోరాటం విజయవంతం అవుతుంది" అని అన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలకు ముందే సీలింగ్ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతులు ఓటుతోనే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.ముత్యాలు,, పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**కొడంగల్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** కొడంగల్ మండలం అన్నారం గ్రామంలో వెంకటేశ్వర్ స్వామి దేవాలయం వినాయకుడిని భక్తి భావంతో నిత్యం పూజలు అందుకున్న గణనాథుని ఊరేగింపుగా డబ్బు వాయిద్యాల మధ్య ధ్యాన్సులతో ర్యాలీగా తరలివెళ్లి వాగులో గంగమ్మ ఒడికి గణనాథుని చేశారు.

## వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న

### వన్నవాడ లక్ష్మి ప్రభాకర్ రెడ్డి



**యాచారం, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** యాచారం మండలం,సింగారం గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో స్వామివారి యొక్క మహా ప్రసాదమైనటువంటి లడ్డుని వేలంలో 1,07,777 రూపాయలకు వన్నవాడ లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి దంపతులు కైవసం చేసుకోవడం జరిగింది. లడ్డు గ్రహీత ఆ యొక్క మహా ప్రసాదాన్ని స్థానిక ప్రజలకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. అనంతరం స్వామి వారి యొక్క శోభాయాత్ర అంగరంగ వైభవంగా సంస్కృతి సంప్రదాయాల నడుమ సాగుతూ గంగమ్మ ఒడికి చేర్చడం జరిగింది.

**కాప్రా (జనంసాక్షి): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ రోడ్ నెంబర్ 1,2 లోనీ, వేస్ట్ గాంధీనగర్ ఏర్పాటుచేసిన వినాయకునికి నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ , కౌన్సిలర్ అనంతరెడ్డి, గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి, నాగరాజు, కాలనీ అసోసియేషన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.**

# ఆమనగల్ బజరంగ్ యూత్ గణేష్ లడ్డూ వేలం

- రికార్డు స్థాయిలో రూ.2 లక్షల 9 వేలు,కు దక్కించుకున్న కౌకుంట్ల శరత్ కుమార్ రెడ్డి
- నిత్య పూజలందుకున్న గణేషుడి వద్ద భక్తులకు అన్నదానం



**తలకొండపల్లి/ఆమనగల్ సెప్టెంబర్ 06(జనంసాక్షి):** ఆమనగల్ పట్టణంలో అందరి దృష్టిని ఆకర్షించేలా ఈసారి గణేషుడి లడ్డూ వేలంపాట అట్టహాసంగా పూర్తైంది.పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో ఉన్న బజరంగ్ యూత్ గణేష్ లడ్డూ వేలం 2 లక్షల9 వేల రూపాయలతో రికార్డ్ సాధించి పట్టణంలో అందరి దృష్టిని అకర్శించింది.ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ సభ్యులు,కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహాగణ పతి,కి మండపంలో 9 రోజులు భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు చేశారు.చివరి రోజైనా శుక్రవారం మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.అనంతరం కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన లడ్డు వేలంపాటలో కనివినిఎరుగని రితిలో ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో రికార్డ్ స్థాయిలో వేలంపాట రూ,2 లక్షల9 వేల కు కౌకుంట్ల శరత్ కుమార్ రెడ్డి సొంతం చేసుకున్నారు.అదేవిధంగా విఘ్నేశ్వరుని ధనలక్ష్మి మాలను వేలంపాట రూ,1లక్ష 42 వేల 500,లకు మంచుకొండ చంద్ర శేఖర్ శోభారాణి దంపతులు,ఆపిల్ కలశాన్ని వేలం పాటలో రూ,79 వేలకు మాకం శంకర్ శారదా దంపతులు దక్కించుకొని బజరంగ్ యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు మంచుకొండ చంద్రశేఖర్,గుత్తి శేఖర్,మాకం సాయిబాబా,చందు నాయక్,చేతుల మీదుగా అందుకున్నారు.అనంతరం నిమజ్జనానికి బయలుదేరిన వినాయకుడి,కి మేళ తాళాలు,బ్యాండ్,ఆటపాటలతో స్వామివారి నిమజ్జన ఊరేగిం పు చూడ ముచ్చటగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుత్తి దామోదర్, చంద్రమౌళి గౌడ్,శంకర్ నాయక్,గుత్తి రాహుల్,శేఖర్, హరీష్,శివ,బాలు, గిరి,శేఖర్ , హర్షిత్,సాయి,సచిన్,యశ్వంత్,బాబి,అభిరామ్,రిక్కీ పాల్గొన్నారు.

# చీమల దరి మొరంగపల్లి గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం

- భక్తిశ్రద్ధలతో కోలాటాలు భజనలతో ఊరేగింపు

**మోమిన్ పేట సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల పరిధిలోని చీమలదరి మొరంగపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం అంగడంగా వైభవంగా భక్తిశ్రద్ధలతో కోలాటాలు భజన కీర్తనలతో శుక్రవారం రాత్రి శనివారం ఘనంగా నిర్వహించారు మొరంగపల్లి గ్రామంలో చీమలదరి హనుమాన్ మందిరం వద్ద గణేష్ కట్ట దుర్గమ్మ గుడి అంబేద్కర్ యువజన సంఘం మహాదేవ్ టీం చీమలదరి గ్రామంలో పెద్దమ్మ గళ్ళ కాంగ్రెస్ నాయకుడు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ వినాయకులను ప్రతిష్టించారు ఈ గణనాథులకు భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు రామాయణ పారాయణం హనుమాన్ చాలీసా వంటి కీర్తనలతో నిత్య పూజలు నిర్వహించారు అనంతరం గ్రామపు రాజకీయాలకతీతంగా సామూహికంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శిలు వెంకటేశం మాఅయ్య యాదవ్ పెద్ద గొల్ల మల్లయ్య మహాదేవ్ టీం అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ చాకలి రాజు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింలు మాజీ అధ్యక్షుడు వెంకటయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి మాజీ కాంగ్రెస్ నాయకుడు హరీష్ రెడ్డి బంటు నవీన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి చాకలి మణికొండ అశోక్ 25 వేలకు లడ్డు కైవసం తీసుకున్నాడు ఈ కార్యక్రమంలో చాకలి మహేందర్ చిన్నారెడ్డి ప్రేమ్ సాగర్ చాకలి గోవర్ధన్ మహేంద్ర వార్డు సభ్యులు ఆయా పార్టీల నాయకులు సంఘ సేవకులు హిందూ బంధువులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ్ నగర్ కాలనీ గల్లీ గణేష్ లడ్డూల వేలం పాట...



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీ రామ్ నగర్ కాలనీ పరిధి గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన లడ్డూల వేలం పాట ఆద్యంతం వైభవంగా కొనసాగింది. వేలం పాటలో లడ్డూను దక్కించుకోవడానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు తీవ్ర పోటీని ఎదుర్కొన్నారు. కాగా మండపంలోని ప్రధాన లడ్డును వేలం పాటలో పోటీపడి పులి సమ్మయ్య అక్షరాల 2 లక్షల వెయ్యి రూపాయలకు దక్కించుకోగా రెండవ లడ్డును శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన గణేష్ ఫోటో స్టూడియో యజమాని గణేష్ యాదవ్ 80 వేల 116 రూపాయలకు సొంతం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొని గల్లీ గణేష్ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కావడంతోపాటు అనంతరం నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో సైతం భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని గల్లి గణేశుడికి కడసారి వీడ్కోలు పలకడం గమనార్హం. కాగా వేలంపాటలో భారీ ధారను వెచ్చించి లడ్డూలను సొంతం చేసుకున్న పులి సమ్మయ్యను, గణేష్ యాదవ్ ను గల్లీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు బలరాం యాదవ్ తదితరులు ఘనంగా సత్కరించి వారి కుటుంబాలు దినదిన ప్రవర్తమానం చెందడంతో పాటు ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, కీర్తి ప్రతిష్టలు సంప్రాప్తించాలని ఆకాంక్షించారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య



**కోట్ పల్లి సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** గ్రామాల ను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య అన్నారు. కోట్ పల్లి మండల కేంద్రంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 55 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కోట్ పల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ రియాజ్, శివానందం, మాజీ మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందయ, సీనియర్ నాయకులు చిత్ర శేఖర్, అభిమానులు ఉన్నారు.

# అల్వాల్‌లో గణేశ పూజల్లో మైనంపల్లి

**అల్వాల్, సెప్టెంబర్ 6(జనంసాక్షి):** గణనాథుడి కరుణతో ప్రజలకు సుఖశాంతులు కలగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రార్థించారు. శనివారం అల్వాల్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని గణేశ్ మండపంలో జరిగిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం శ్రీ సాయి కాలనీలోనూ గణపతి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు తోట లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మండలి సభ్యుల కృషిని నిమజ్జనం శాంతియుతంగా, విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 30 లక్షలతో గ్రామ పంచాయితీ

## భవనానికి భూమి పూజ



**కొడంగల్ ,సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామ పంచాయితీ భవనము భూమి పూజ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 30 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొడంగల్ ఇంచార్జ్ తిరుపతన్న, మండల అధ్యక్షులు ప్రశాంత్ ,పిసిసి మెంబర్ యూసుఫ్ సాకారంతో ప్రత్యేక నిధులు సహకరించినందుకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రశాంత్ ఏఈ కిరణ్, మాజీ సర్పంచులు అన్ని రెడ్డి, కుమ్మరి మొగులయ్య ,శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, కానగడ్డ శ్రీనివాస్, లక్ష్మప్ప, మాసప్ప, ఈడికి అంజిలప్ప, గండి మహేష్ ,బ్రదర్స్ ,సయ్యద్ బాషా, సాయిలు, అప్సర్ పాష, కాంట్రాక్టర్ సుభాష్ నాయక్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న పంతం మల్లయ్య



**యాచారం, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని లడ్డు వేలం పాటలో పెద్ద లడ్డుని 1,02116 రూపాయలకు పంతం మల్లయ్య, చిన్న లడ్డును బీనమోని మల్లేష్ 58,116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం గణనాథుని నిమజ్జనం గ్రామంలో భారీ శోభయాత్ర నిర్వహించి గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన భక్తులకు

## బిఆర్ఆర్ ఫౌండేషన్ వితరణ

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని ఇనామ్ గూడ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి స్వయంగా భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ యువత గంజాయి మత్తుకు బానిస కాకుండా కాపాడడం ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గంజాయి సరఫరాపై నియంత్రణ తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. “రక్షకు గుడ్ బై చెప్పి జీవితానికి స్వాగతం పలకాలి” అని ఆయన పేర్కొన్నారు. సుర్వి రవి గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, వంటల గణేష్ యాదవ్, పసుల శేఖర్ గౌడ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లు ప్రచురించడం జరిగింది

– ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్



**జిల్లేడు చౌదరి గూడ సెప్టెంబర్ 6(జనంసాక్షి):** జిల్లేడుచౌదరి గూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను తయారు చేశారు శనివారం నాడు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధికారులతో కలిసి జాబితాను ప్రచురించడం జరిగింది. ఈ జాబితా పై ఏమైనా అభ్యతరాలు ఉంటే ఆయా గ్రామ కార్యదర్శులకు ఎంపీడీవో కార్యాలయంలో కానీ తెలుపగలరని పేర్కొన్నారు. జాబితా అభ్యంతరాలపై సోమవారం 11:30 నిమిషాలకు ఎంపీడీవో కార్యాలయంలో ఆల్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులతో పార్టీలు ప్రతిపాదించిన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లేడు చౌదరి గుడా మండలంలో మొత్తం తొమ్మిది ఎంపిటిసిలు ఒకటి జడ్పిటిసి స్థానానికి గాను 45 పోలింగ్ స్టేషన్లో ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఎంపీఓ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## గణనాధులకు పూజలు చేసిన ఎంపీ ఈటెల



**శామీర్ పేట (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలో పలు గణనాధులను ఎంపీ ఈటల సందర్శించి పూజలు నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట, దేవరయంజాల్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించారు. తూంకుంట లోని లవ్లీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. దేవర యంజాల్ లోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. దేవరయంజాల్ లో గణనాధుని గత 70 సంవత్సరాలుగా మండపాన్ని ఏర్పాటు చేసి గణ నాధునికి పూజలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ గణేష్ ఉత్సవా లను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, శామీర్ పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, లవ్లీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, దేవరయంజాల్ లో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పట్నం నరసింహారెడ్డి గ్రామస్తులు దాసరి గోపాల్ రెడ్డి, పీసరి సుధాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, టీచర్ నరసింహారెడ్డి, మల్లికార్జున ముదిరాజ్, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో రూ.1.51 లక్షల లడ్డు కైవసం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్6(జనంసాక్షి):** హైదర్ షాకోట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో జరు పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి రూ. 1.51 లక్షలకు కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుని ఊరేగింపు జరిపి, ఆలయ ప్రాంగణంలో నిమర్జన ం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బై బై గణేశా... శేరిలింగంపల్లిలో గణనాథునికి ఘనంగా వీడుకోలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. పదకొండు రోజులపాటు శేరిలింగంపల్లి ప్రాంతవాసులను ఆధ్యాత్మిక చింతనలో ఓలలాడించిన ఆ విఘ్నాధిపతి శనివారం గంగమ్మ ఒడికి చేరి ఈ ఏడాదికి వైభవంగా వీడ్కోలు అందుకున్నాడు. శేరిలింగంపల్లి పరిధిలో ప్రధానంగా దుర్గం చెరువు, సున్నం చెరువు, గంగారం పెద్ద చెరువు, రాయదుర్గం పరిధి చెరువు తదితర చెరువుల వద్ద వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిన విషయం విధితమే. వినాయక చవితి పండుగ ప్రారంభమైన ఆగస్టు 27 నుండే జిహెచ్ఎంసి అధికారులు, పోలీసు శాఖ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు సాగి గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు. ప్రతి చెరువు వద్ద భారీ, మధ్యతరహా క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు చిన్న చిన్న గణేష్ ప్రతిమల కోసం బేబీ పాండ్లను సైతం సిద్ధం చేయడం విశేషం. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నిమజ్జనం కోసం తరలివచ్చే భక్తులకు మంచినీరు, మందులు తదితర అవసరాల నిమిత్తం అన్ని శాఖల అధికారులు ఏకతాటి పైకి వచ్చి కార్యక్రమం సజావుగా సాగడానికి తమ వంతు కృషిని అందించడం జరిగింది. శేరిలింగంపల్లి పరిధి గచ్చిబౌలి, కొండాపూర్, ఆర్ సి పురం పార్ట్, మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, మాదాపూర్, హఫీజ్పేట్ డివిజన్లో పరిధిలోని ఆయా కాలనీలో, వివిధ బస్తీలు, పలు సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపాలు భక్తులను ఆకట్టుకునేలా, ఆధునిక హంగులతో ఎంతో సుందరంగా ముస్తాబై అనునిత్యం ప్రత్యేక పూజలు, భజనలు, భక్తి పాటలతో పారవశ్యం చెంది శనివారం నిమజ్జనం రూపంలో ఈ ఏడాదికి ముగింపు పలకడం జరిగింది. రాష్ట్ర పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, పూజిత జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి, మంజుల రఘునాథ్ రెడ్డి తదితరులు తమ డివిజన్లో పరిధిలోని మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ పండుగకు మరింత నూతన ఉత్సాహాన్ని అందించడం విశేషం. వివిధ కాలనీల నాయకులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కులమతాలకతీతంగా వినాయక చవితి మహా పర్వదినాన్ని గొప్పగా జరుపుకున్నారని, ఓవైపు మతసామరస్యంతో పాటు మరోవైపు భగవంతుడు విషయంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక చింతన శుభసూచకమని ప్రజా ప్రతినిధులు, కాలనీల అసోసియేషన్ నాయకులు పేర్కొనడం జరిగింది.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 148వ అన్నవితరణ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శనివారం 148 వ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం చేపట్టిన ఈ ఉచిత అన్నదాన కార్యక్రమంలో దాదాపు 2 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ మాట్లాడుతూ తమ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన వితరణ కార్యక్రమం ప్రతివారం నిరాటంకంగా సాగుతుందని, ఈ కార్యక్రమం తమకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి శనివారం మధ్యాహ్నం చందానగర్ పరిధితోపాటు పరిసర ప్రాంతాల్లో కొన్ని వేలమంది కార్మికుల, దినసరి కూలీల, అభాగ్యుల, అన్నార్తుల ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్ అన్నార్తుల ఆకలి తీర్చాలన్న స్ఫూర్తితో అన్ని ఇబ్బందులను అధిగమించి తప్పకుండా భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. శనివారంతో 148 వారాలను పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ అన్న వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆహుతులకు భోజనాన్ని అందించిన అనంతరం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రతి శనివారం కనీసం 2 వేల మంది అన్నార్తులకు ఒక పూట కడుపు నింపుతుండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక ఆశయంగా భావి స్తూ ఆకలితోవున్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్పసేవ అని, దీనిని దృష్టిలో ఉంచుకొని చందానగర్ లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తుండడం జరుగుతుందన్నారు. వందలమంది పేదలు నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం అందు కోవడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజే యడంపట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వీలైన ంత సుదీర్ఘకాలం శనివారం మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని తప్పకుండా ముం దుకు తీసుకెళ్తామని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయిలో చౌదర్ పల్లి గణనాథుని లడ్డు వేలం

- లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో రూ,62 వేలకు కైవసం చేసుకున్న జాజాల కృష్ణయ్య



**తలకొండపల్లి సెప్టెంబర్06 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహాగణపతి,కి మండపంలో 9 రోజులు నిత్య పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన విగ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో పలువురు పోటీ పడగా చివరగా జాజాల కృష్ణయ్య రూ,62 వేలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.తొమ్మిది రోజులు పవిత్రమైన పూజలు అందుకున్న గణనాథుని లడ్డును కైవసం చేసుకోవడం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భగవాన్ రెడ్డి,చంద్రయ్య,ప్రదీప్ రెడ్డి,రామారావు,రఘుమా రెడ్డి,రాంరెడ్డి,శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,జంగయ్య, గోపాల్,భద్రాచలం,శ్రీరామ్ రెడ్డి,శ్రీశైలం,జాజాల నరేష్,శ్రీను,సత్యనారాయణ, ,శ్రీశైలం,రాఘవేందర్,నరసింహ,యువకులు మహిళలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వినాయక ఫ్రెండ్స్ గణనాథుని శోభయాత్ర

**ఘట్కేసర్, సెప్టెంబర్, 6 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో 18వ బ్లాకు వద్ద శివ చౌదరి హేండిగా మధు మోహన్ నేతృత్వంలో వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణనాధుడు నవరాత్రులు పూజలు అందుకొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఆటపాటలతో విగ్నేశ్వరుడు శోభయాత్రకు బయలుదేరి వెళ్లారు. వినాయక ఫ్రెండ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో 9 రోజులు పూజలు అందుకున్న మహాగణపతి పెద్ద లడ్డు ప్రసాదాన్ని కొట్టాల అరుంధతి వెంకటేశ్వర రెడ్డి దంపతులు 90,116 రూపాయలకు వేలం పాటలో గెలుపొందారు. అదేవిధంగా 46,016 రూపాయలకు రెండవ లడ్డును గిరగాని శ్రీకాంత్ గౌడ్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ మహాగణపతి ప్రసాదం మాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ రాజు, కిరణ్ రెడ్డి, ప్రణీత్, శ్రవణ్ కుమార్, ఆదిత్య అరుణ్ చందు మహేష్ చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్కేపల్లిలో 101 గణనాధుల ఒకేరోజు శోభాయాత్ర

- గ్రామపంచాయతీ గణనాథుని లడ్డు 6,50,000వేలకు కైవాసం చేసుకున్న ముదిగొండ ప్రభాకర్ యాదవ్
- గ్రామంలో వినాయకుని శోభాయాత్ర నృత్యాలు భజనలు పాల్గొన్న పలువురు సినీ తారలు ప్రముఖులు



**మొయినాబాద్ సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** ఎన్కేపల్లి గ్రామంలో 101 గణనాధుల ఒకే రోజు శోభయాత్ర నిర్వహించారు. లడ్డు వేలంపాట ఆ గ్రామ పెద్దలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన 25 కిలోల అతిపెద్ద లడ్డు వేలం పాటలో ముదిగొండ ప్రభాకర్ యాదవ్ కుటుంబ సభ్యులు సుశీల ఆధ్వర్యంలో 6,50,000 వేలకు సొంతం చేసుకున్నారు.వేలంపాట శనివారం గ్రామంలో గణనాధుల శోభాయాత్ర సందర్భంగా గ్రామస్తులందరూ గ్రామంలో ఏర్పాటు చేసిన 101గణనాధుల శోభాయాత్రలో భాగంగా లడ్డూలను వేలంపాట నిర్వహించారు. అందులో ముఖ్యంగా గ్రామానికి సంబంధించిన లడ్డును వేలం పాటలో ముదిగొండ ప్రభాకర్ యాదవ్ 6,50,000 వేలకు కైవసం చేసుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పది సంవత్సరాల నుంచి తాను కైవాసం చేసుకోవడానికి కృషి చేస్తు గ్రామంలో పోటీ పడుతున్న ఈరోజు లడ్డు కైవాసం చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్కేపల్లి గ్రామంలో గత 50 సంవత్సరాలుగా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న గణనాధులు అన్నిటిని ఒకేరోజు నిమజ్జనం చేయడం ఈ గ్రామంలో ఆనవాయితీగా వినాయకుని శోభ యాత్ర సాగడం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు ప్రముఖులు సినీ తారలు విచ్చేసి తిలకించడం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. దీంతో ఎన్కేపల్లి గ్రామం శోభాయాత్రలో భక్తులు మునిగి తేలారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**– 300కు పైగా వ్యక్తులకు రోగ నిర్ధారణ పరీక్షలు**



**తాండూరు సెప్టెంబర్ 6(జనంసాక్షి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సేవా భారతి, మధుకర్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రాంత సేవాప్రముఖ్ శివశంకర్ ప్రచారక్, దోమ వెంకటేష్ జిల్లా సేవా ప్రముఖ్ ,డాక్టర్ రమేష్ జిల్లా సహ సేవ ప్రముఖ్ ,మైలవరం శ్రీనివాస్ నగర సేవాప్రముఖ్, డాక్టర్ విమలాకర్ రెడ్డి మధుకర సేవా సమితి ఫౌండర్ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ల బృందం పాల్గొన్నారు. వీరితోపాటు ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, తదితర సేవా సంస్థల ప్రముఖులు ఈ కార్యక్రమంలో సేవలందించారు. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ముఖ్య ఉద్దేశం బడుగు బలహీన వర్గాలు, అల్పాదాయ వర్గాలకు మేలు చేసే విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి సుమారు 300కు పైగా వ్యక్తులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అత్యాధునిక వనరులను ఉపయోగించి ఏఐ టెక్నాలజీతో పరీక్షలు జరిపి రోగ నిర్ధారణను నిర్ణయించి తగు విధమైన తరుణోపాయాన్ని సూచిస్తూ తెలిపారు. డాక్టర్ల బృందం వెల్లడించారు. రోగ నిర్ధారణ జరిగిన అనంతరం తగు విధమైన మెడిసిన్స్ ఆపరేషన్ అవసరమైతే చికిత్సలు నిర్వహించడం కూడా జరుగుతుందని తెలిపారు. వ్యాధి నిర్ధారిత పరీక్షలు చేసుకున్నట్లయితే సుమారుగా వెయ్యి నుంచి 20వేల వరకు ఖర్చులు అవుతాయని అటువంటి పరీక్షలను మధుకర సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెల రెండు పర్యాయాలు రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలలోనూ స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంస్థలు ఈ సదుపాయాలను ఉపయోగించుకొని ప్రజలను ఆరోగ్యము మహాభాగ్యం దిశగా ప్రోత్సాహాన్ని అందించాలని వారు కోరారు.

## వామ్మో.. ఇదేమి కంపు, డ్రైనేజీ కంపు..

# దివ్యాంగుల కాలనీ ఎన్టిపిసి రోడ్డు కంపు కొడుతున్న

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- పట్టింపే..లేని మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది.



**ఘట్కేసర్ సెప్టెంబర్, 6 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా పోచారం పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్యంతో శానిటేషన్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీ నుంచి ఎన్టిపిసి వెళ్లే రహదారి దుర్వాసనతో కంపు కొడుతుంది. కింది లైన్ లో డ్రైనేజీ కుండీలు నిండిపోవడం వల్ల పై లైన్లు కూడా డ్రైనేజీ కుండీలు నిండి పొంగిపొర్లుతున్నాయని, కాలనీ మొత్తం కంపు కొడుతుందని, ఆ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారై మలమూత్ర వ్యర్థాలు నేరుగా పరిసరాల్లోకి చేయడంతో ఆ ప్రాంతాలు దుర్గంధ భరితమయ్యాయి. డ్రైనేజీ లో చేరే వ్యర్థాలు బయటకు లీకు కావడంతో పాటు నేరుగా రోడ్డుపైకి రావడంతో దారి మలమూత్రలతో మొత్తం నిండిపోయింది. దారి మూసుకుపోయింది. ఆ కంపును భరించలేక ప్రయాణికులు, పాదచారులు ముక్కుకు చేతులు అడ్డుపెట్టుకుంటున్నారు. గతవారం రోజులుగా ఈ పరిస్థితి నెలకొందని అధికారులు మున్సిపల్ సిబ్బంది సైతం చోద్యం చూస్తున్నారు. తప్ప ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని వికలాంగుల కాలనీవాసులు వాపోతున్నారు. ఈ పరిస్థితి వల్ల అతిసారం, కలరా, డయేరియా లాంటి రోగాలు బారినపడే ప్రమాదం ఉందని, అటు పక్కగా దారిన వెళ్లే ప్రయాణికులు, పాదచారులు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికే పక్కన ఉన్న నిరుపయోగంగా ఉన్న పార్కు వల్ల దోమలు విపరీతంగా పెరిగి దివ్యాంగుల కాలనీవాసులను కుట్టి ఇబ్బంది పెడుతున్నాయని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వంటి రోగాలు వస్తే తట్టుకోలేరని, భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయాలపై శానిటేషన్ సిబ్బంది పట్టించుకోవాలని దివ్యాంగులు కోరారు. ఇకనైనా కనీసం మానవత్వం ఉంటే, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, శానిటేషన్ సిబ్బందితో డ్రైనేజీ నీరు బయటకు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకం

**– లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ్ బసప్ప**



**తాండూరు సెప్టెంబర్ 6(జనంసాక్షి):** నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ్ బసప్ప పేర్కొన్నారు. శనివారం తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో లయన్స్ క్లబ్ తాండూరు వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 , 2025 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప మరియు ఉపాధ్యాయులు జయశ్రీ, స్వప్నకుమారి, భాగ్యశ్రీ, భానుప్రకాష్, నర్సింహులు బృందాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ్ బసప్ప మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ్ బసప్ప, ట్రెజరర్ గౌరీశంకర్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సల్ల దామోదర్, జిల్లా చైర్మెన్ పాసారం బస్వరాజు, యాద్రామి బసనప్ప, మెంబర్ జయంత్ మరియు చైర్మెన్ తుల్జమ్మ మరియు గ్రామపెద్దలు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాదేశిక ఎన్నికల పోలింగ్ వివరాల ప్రదర్శన



**శంకర్ పల్లి సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** మండల ప్రాదేశిక జిల్లా ప్రాదేశిక పోలింగ్ కేంద్రాల వివరాలు ఓటర్ జాబితా వివరాలను ఆయా గ్రామ పంచాయతీల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని శంకర్పల్లి ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపాల కృష్ణ తెలిపారు. శంకర్పల్లి మండలంలో 11మండల ప్రా దేశిక స్థానాలు ఉన్నాయని వాటికి సంబంధించిన వివరాలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. వీటీ పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేదీ లోపు తెలియజేయాలని కోరారు. ఈనెల 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# హిమాయత్ నగర్ శాలివాహన సంఘం లడ్డు రూ.1,15,000 వేలు

**– కైవాసం చేసుకున్న కుమ్మరి భిక్షపతి**



**మొయినాబాద్ సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్లో గల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు గణేశునికి శనివారం రాత్రి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. అనంతరం లడ్డూను వేలం పాటలో రూ. 1,15,000 లకు కుమ్మరి భిక్షపతి కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేశుని లడ్డు సొంతం చేసుకుందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శాలివాహన గణేష్ ఉత్సవ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

### వినాయకుని నిమజ్జనం

## ప్రశాంతంగా జరుపుకోవాలి

- నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన ముప్పి శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** వినాయకుడి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని, భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలవకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చెరువు వద్ద వినాయకుని నిమజ్జనం ఏర్పాటు పనులను పరిశీలించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగి మైపాల్ రెడ్డి , డి సంతోష్ తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువుకి ఇంలెట్ అవుట్లెట్ రోడ్లను మున్సిపల్ సంతోష్ కి చూయించి వచ్చే సంవత్సరం వినాయకుడి నిమర్జనం కల్లా రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు.దానికి సంతోష్ సానుకూలంగా స్పందించి చెరువు నుంచి బయటకు వెళ్లే దారిలో మట్టి పోయించి రోడ్డు పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు , కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు రామ్గోన్ శ్రీనివాస్ గౌడ్ , మామిడాల సతీష్ , కోటేశ్వరరావు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో అలరించిన

### కూచిపూడి నృత్యం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్6 (జనంసాక్షి):** గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలోని పోచమ్మ టెంపుల్ వద్ద కూచిపూడి నృత్యం లో కళాకారులు అలరించారు. శనివారం ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహా ఆధ్వర్యంలో గురుగండ్లి కళాక్షేత్రం వారు కూచిపూడి నృత్యం నిర్వహించారు.ఈ కూచిపూడి నృత్యంలో విజేతలుగా నిలిచిన నిహారిక, రితికా, కుషి, శ్రీనిధి, అష్ట, హన్సిక, శ్రీజ, మోక్షిక, అనయ,అన్విక లను ప్రశంస పత్రాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం వారిని మాజీ సర్పంచ్ నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వెళ్లిరావయ్యా గణపయ్యా.. భక్తుల వీడుకోలు

**- విగ్నేశ్వరుడి సన్నిధిలో లడ్డు వేలంపాట లిఅత్యధికంగా రూ.1 లక్షకు దక్కించుకున్న మడిగే శివకుమార్**



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** దుద్యాల మండలం కుదురుమళ్ళ గ్రామంలోని త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన నాగులపల్లి గణేష్ లడ్డూ వేలంపాటలో అత్యధి కంగా రూ. 1లక్ష వేలంపాట పాడి గ్రామానికి చెందిన మాడిగే శివకుమార్ అనే యువకుడు లడ్డు,కలశం కైవసం చేసుకున్నాడు. మరో యువతి పెరుమాలి నవనీత రూ. 41 వేలకు మరో లడ్డును కైవసం చేసుకుంది. అనంతరం ప్రత్యేక పూజలు అందుకున్న గనపయ్యా నిమజ్జనానికి తరలి వెళ్లాడు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఊరేగింపులో యువకులు మహిళలు పెద్ద ఎత్తున ఆటపాట లతో అలరించారు.

# అంగన్వాడీ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక

- అంగన్వాడీ టీచర్లకు పనిభారం తగ్గించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, జిల్లా కార్యదర్శి జి.కవిత



**చేవెళ్ల, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించి నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు రోజురోజుకు పని భారం విపరీతంగా పెరిగిందని పని భారం వల్ల అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పని భారాన్ని తగ్గించడం లేదని అన్నారు. అంగన్వాడిచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఫేస్ క్యాప్చర్ తొలగించాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో ఏదైనా ఒకటి కొనసాగించాలని, రెండు యాప్ లలో ఒకే రకమైన పని విధానం ఉందని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే ఆహార సామాగ్రి నాణ్యమైనవి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా మున్నూరు ఉమారాణి ఉపాధ్యక్షురాలుగా రాధా, ప్రవీణ, పద్మరాణి, ప్రేమలత, సహాయ కార్యదర్శులుగా కవిత, సౌభాగ్య, సరస్వతి, భూదేవి, 20 మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రాజెక్టులోని సెక్టార్ లీడర్స్ పాల్గొన్నారు.

## కటికల శ్యామలమ్మకు మాజీ ఎమ్మెల్యే నివాళి

- దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి సెప్టెంబర్ 06(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ మాతృమూర్తి శ్యామలమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్ లో శ్యామలమ్మ దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,బారాస నాయకులు హాజరై ఆమె చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ జడ్పిటిసి నరసింహ,మాజీ సర్పంచులు గోపాల్ నాయక్,లలిత జ్యోతయ్య,లక్ష్మణ్ నాయక్,మోహన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకటయ్య,రమేష్, సంపత్, మల్లేష్ ,రాజు,పాండు,యాదయ్య,రాములు,యువ నాయకులు బుచ్చిబాబు ,బారాస నాయకులు,బంధువులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

- ప్రధానోపాధ్యాయులు పి.మహేష్ కుమార్



**తాండూరు సెప్టెంబర్ 6(జనంసాక్షి):** పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానంచేశామని పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి. మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం యాలాల మండలం దేవనూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కావలి పండరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేవనూర్ నుండి పదోన్నతి పై వికారాబాద్ బాలుర ఉన్నత పాఠశాలకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పదోన్నతి పై వెళ్లినందుకు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను ఎయంసి చైర్మన్ సుమిత్ర రాజేందర్ ఘనంగా సన్మానించారు. విజయవంతం చేసినందుకు గాను ప్రతిఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. మహేష్ కుమార్ , ఉపాధ్యాయులు శ్రీశైలం, శ్రీనివాస్, కృష్ణయ్య, హిమజా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని లడ్డు 36000 వేలు

**- లడ్డును కైవాసం చేసుకున్న తెలుగు చరణ్ ముదిరాజ్**



**మొయినాబాద్ సెప్టెంబర్ 06(జనంసాక్షి):** గణనాథుని లడ్డు వేలం పాటలో 36,000 పాట పలికింది. మొయినాబాద్ మండల పరిధిలోని అండాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ కాలనీలో ఏర్పాటుచేసిన గణేశుని లడ్డు నిమజ్జనం సందర్భంగా వేలపాట నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన తెలుగు చరణ్ ముదిరాజ్, సొంతం చేసుకున్నాడు. అండాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నల్లు, పెద్దలు, మహిళలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కలిసి అందరూ ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో గణేష్ నిమజ్జన ఉత్సవ ర్యాలీ వైభవంగా సాగింది.

## గండిపేట మండలంలో రికార్డు స్థాయిలో

### గణనాథుల లడ్డులు కైవసం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్6 (జనంసాక్షి):** గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని గణనాథుల లడ్డులు వేలం పాట లో భక్తులు పోటా పోటీగా లడ్డులను దక్కించుకున్నారు. శనివారం వినాయక నిమజ్జనం కు ముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన వేలంపాటలో ఖానాపూర్ గ్రామం లోని శ్రీ వరసిద్ధి వినాయక మండపం లడ్డు ధర రికార్డు స్థాయిలో పలికింది. పోటాపోటిగా జరిగిన లడ్డు వేలం పాటలో మస్కూరి శంకరయ్య కుటుంబం మస్కూరి గోపాల్ ముదిరాజ్, జంగయ్య ముదిరాజు లు రూ.14,26,160 లక్షల వినాయక లడ్డును కైవసం చేసుకున్నారు. కోకాపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలు కోకాపేట మాజీ కౌన్సిలర్ దుర్గేష్ యాదవ్ రూ.6 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్నారు. అలాగే కొకపేట్ ఎస్వీఎస్ యూత్ లడ్డు ను రూ.4 లక్షలకు ముంగి బుజంగా రెడ్డి కైవసం చేసుకున్నారు. అల్కాపూర్ ఎంజీ పార్కు వినాయక మండపంలో కొలుదీరిన వినాయక మండపంలో ని గణనాథుని లడ్డు వేలం పాటలో కస్తూరి రాములు ముదిరాజ్ వారి కుమారుడు కస్తూరి కార్తీక్ ముదిరాజ్ రూ.8.11 లక్షలకు లడ్డు వేలం పాటలో సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అతర్వా అధ్యక్షులు వంశీ, అల్కాపూర్ టౌన్షిప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## శ్రీ మణికంఠ బ్యాటరీ, సేల్స్ అండ్ సర్వీస్ బైక్ వాష్ సర్వీస్ గొప్ప ప్రారంభం.

**ఘట్కేసర్, సెప్టెంబర్, 6 జనం సాక్షి :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో శ్రీ మణికంఠ బ్యాటరీ సేల్స్ అండ్ సర్వీస్ గొప్ప ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ బి - బ్లాక్ అధ్యక్షులు వేమన మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిదులుగా హాజరై కే దిలీప్ గౌడ్ తో ప్రారంభింపజేశారు. ప్రజలకు సరసమైన ధరలకు మోటార్ వెహికల్ సంబంధించి బ్యాటరీలు అమ్మకం,వాటర్ సర్వీసింగ్ బైక్ సర్వీసింగ్ వంటివి ప్రజలకు అందుబాటులో ఉండేలా షాపును ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి సదా అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కే కృష్ణ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కె దిలీప్ గౌడ్, కే కృష్ణ గౌడ్, వేముల మహేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.




**ఘట్కేసర్, సెప్టెంబర్, 6 జనం సాక్షి :**
మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ గారి ఆదేశానుసరం ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు ఘట్కేసర్ మున్సిపల్ లోని అంబేద్కర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ స్లాబ్ రెట్లు భారీగా తగ్గించడంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించినందుకు.. మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జిఎస్టీ పూర్తిగా ఎత్తివేసారు దీంతో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు భారీ లాభం చేకూరనున్న శుభసందర్భంగా మన ప్రియతమ ప్రధానినరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేశారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి , మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, పాడిగం వీరేశం, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చల్లక శ్రీధర్, మంగు రాధిక, కార్యదర్శి సిద్దిరాజ్, కోశాధికారి మెడబోయిన నరేష్, సీనియర్ నాయకులు పల్లె మధు, మంగు శ్రీనివాస్ రావు, ఏనుగు మచ్చేందర్, ఎర్రోళ్ల శ్రీరాములు, జైపాల్ రెడ్డి, భాను ప్రకాష్, బాల్ నర్సింహ, శ్రీనివాస్, చిల్కమరి మహేష్, యువమోర్చ సురేందర్ యాదవ్, కనుకుర్తి మనోజ్ కుమర్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**తాండూరు, సెప్టెంబర్ 6 జనం సాక్షి :**
యాలాల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రకటించిన రెండు స్లాబుల జీఎస్టీ ద్వారా బీద, మధ్యతరగతి ప్రజలకు దసరా కానుక ముందుగానే అందిందని, 18% మరియు 5% జీఎస్టీ స్లాబులతో నిత్యావసర వస్తువులను 5% స్లాబులోకి తీసుకొచ్చారని, విద్య, వైద్యానికి సంబంధించిన వస్తువులను



0% స్లాబులో ఉంచడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జీఎస్టీ స్లాబులను ఆర్థికవేత్తలు, దేశ ప్రజలు కొనియాడుతున్నారని, బీజేపీ కార్యకర్తగా గర్వంగా ఉందని తెలిపారు. శుక్రవారం యాలాల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు చౌకబారు రాజకీయ మాటలు మాట్లాడుతూ, గతంలో తాము యాలాలకు ఏమీ చేయలేదని ఆరోపించడంపై ఆకుల శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా బీజేపీ సర్పంచ్‌గా కొనసాగుతూ, కాంగ్రెస్ హయాంలో ఒకే ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా, బీజేపీ అధికారంలో 12 ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చామని, రైతుల పేరిట స్వంత డబ్బులతో డీడీలు తీసి గృహ, వ్యవసాయ, వ్యాపార సముదాయాలకు విద్యుత్ ఆటంకం లేకుండా చేశామని, యాలాల నుంచి గోవిందరావుపేట వరకు విద్యుత్ లైను వేసి లైట్లు అమర్చామని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు తాము తెచ్చామని చెప్పుకున్న ట్రాన్స్‌ఫార్మర్ కూడా రైతులు చెందాలు వేసిన డబ్బుతో, దీనదయాళ్ ఉపాధ్యాయ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైందని స్పష్టం చేశారు. ఎదుటి వారిపై ఆరోపణలు చేసేముందు ఆలోచించాలని, అనుమానాలుంటే ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడున్నాయో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని బీజేపీ మండల శాఖ తరపున హెచ్చరించారు.

# అడవి పందుల బెడద

## అడవి పందుల వల్ల పంటలకు నష్టం



**రైతు సోదరులారా, అడవి పందులు మన పంటలను, జీవనాధారాన్ని నాశనం చేస్తూ మన గుండెలను కోస్తున్నాయి. మక్క, వరి, వేరుశనగ, జొన్నలు 20-80 శాతం నష్టపోతుంటే, కొడంగల్, సంగారెడ్డి, వికారాబాద్ రైతుల కష్టం చూస్తే నా మనసు కలుక్కుమంటోంది. ఒక రైతు విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటన గుండెను తడమగలదు. నేను, జి. తులసి, మీ వ్యవసాయ అధికారిణిగా, మీ బాధలో భాగమై, పంటలను కాపాడేందుకు సహజ, రసాయన, ఆధునిక చర్యలను సూచిస్తున్నాను. ఎకోడాన్ స్ప్రే (1:50), నీమ్, మిరియాల ద్రావణాలు (100 గ్రాములు, 1 లీటరు) 65-70 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి. కుళ్లిన గుడ్లు, రోమాలు, సోలార్ ఫెన్సింగ్, అల్ట్రాసోనిక్ పరికరాలు (20-40 కిలోహెర్ట్జ్) వాడండి. సముహా ఫెన్సింగ్‌తో 75 శాతం ఫలితాలు సాధ్యం. ప్రభుత్వ సబ్సిడీల కోసం కార్యాలయాలను సంప్రదించండి. కలిసి పోరాడి, మన పంటలను కాపాడుకుందాం!**

- సహజ, రసాయన రిపెల్లెంట్ల వాడకం
- సాంప్రదాయ పద్ధతులతో నష్ట నివారణ
- ఫెన్సింగ్, సరిహద్దు పంటల ఏర్పాటు
- శబ్దం, కాంతి పరికరాల వినియోగం
- సమూహ ఫెన్సింగ్, ఇతర సహజ చర్యలు

**కొడంగల్, సెప్టెంబర్ 6 జనం సాక్షి :**
అడవి పందులు తెలంగాణలోని రైతులకు పెను సవాలుగా మారాయి. మక్క, వరి, వేరుశనగ, జొన్న, కూరగాయల వంటి పంటలను 20 నుంచి 80 శాతం వరకు నాశనం చేస్తూ రైతుల ఆర్థిక స్థితిని దెబ్బతీస్తున్నాయి. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (2025) నివేదిక ప్రకారం, కొడంగల్, సంగారెడ్డి, వికారాబాద్ వంటి ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ప్రభుత్వం నష్టపరిహారాలు, సబ్సిడీలతో సహాయం చేస్తున్నప్పటికీ, రైతులు సమగ్ర చర్యలు అవలంబించాలని మండల వ్యవసాయ అధికారిణి జి. తులసి సూచించారు. సహజ, రసాయన, ఆధునిక పద్ధతులతో కూడిన తాజా చర్యలను ఇక్కడ పేర్కొన్నాం.

### సహజ, రసాయన రిపెల్లెంట్లు:
ఎకోడాన్, ఆముదం నూనె ఆధారిత సహజ రిపెల్లెంట్, పందులు, ఎలుకలను దూరం చేస్తుంది. స్ప్రే పద్ధతి: 1 లీటరు ఎకోడాన్‌ను 50 లీటర్ల నీటితో కలిపి, పొలం అంచుల్లో 2-3 అడుగుల వెడల్పుతో స్ప్రే చేయాలి. ఎండలో తడి చేయడం ద్వారా 45 రోజుల ప్రభావం ఉంటుంది. తాడు పద్ధతి: 1:2 నిష్పత్తిలో నీటితో కలిపి, జట్టు తాడును నానబెట్టి, 1 అడుగు ఎత్తున కట్టాలి. రెండు వారాలకు ఒకసారి తడి చేయాలి. సల్ఫర్ పొడి చల్లడం 60 శాతం నష్టాన్ని తగ్గిస్తుంది. తాజాగా, నీమ్ ద్రావణం (100 గ్రాముల నీమ్ పొడి, 1 లీటరు నీరు) స్ప్రే 70 శాతం, మిరియాల ద్రావణం (100 గ్రాములు, లీటరు నీరు) 65 శాతం నష్టాన్ని నివారిస్తాయి.

### సాంప్రదాయ చర్యలు:
కుళ్లిన గుడ్లను (10-15 గుడ్లు/ఎకరం) నీటితో కలిపి స్ప్రే చేయడం లేదా సీసాల్లో ఉంచడం దుర్వాసనతో పందులను భయపెడుతుంది. మానవ లేదా జంతు రోమాలను బుట్టల్లో కట్టి ఉంచడం 40 శాతం నష్టాన్ని తగ్గిస్తుంది. పంది మలం ద్రావణం (1 కిలో, 10 లీటర్ల నీరు) స్ప్రే చేయడం భూభాగ గందరగోళంతో 50 శాతం నష్టాన్ని నివారిస్తుంది. కర్పూరం, కిరోసిన్‌లో ముంచిన తాడులు మూడు వరుసల్లో కట్టడం 45 శాతం ప్రభావవంతం. తాజాగా, ఆవు పేడ, నీమ్ ఆకుల మిశ్రమం (1:5) స్ప్రే 55 శాతం, పంది మలం కేకుల దహనం, మానవ జుట్టు చల్లడం 40 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి.

### ఫెన్సింగ్, సరిహద్దు పంటలు:
సూర్యకాంతి, నల్లజొన్న, అలోవెరా, కుసుమ నాటడం 60 శాతం నష్టాన్ని నివారిస్తుంది. ఆముదం పంట వాసన 50 శాతం ప్రభావం చూపుతుంది. సోలార్ ఫెన్సింగ్ 85 శాతం విజయవంతం, కానీ ఖర్చుతో కూడుకున్నది. కందకాలు (2 అడుగుల లోతు, 3 అడుగుల వెడల్పు) 70 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి. జిజిఫస్, అగేవ్, కాక్టస్ వంటి ముల్లు మొక్కలు 60 శాతం, కొబ్బరి తాళ్లను సల్ఫర్, నీమ్ నూనెతో ముంచి కట్టడం 65 శాతం ప్రభావం చూపుతుంది. తాజాగా, బాంబు బెరదు

1

అంచులు 50 శాతం నష్టాన్ని నివారిస్తాయి.

### శబ్దం, కాంతి పరికరాలు:
వ్యవసాయ విశ్వవిద్యాలయం శబ్ద పరికరాలు, మంకీ గన్‌లు 60 శాతం పందులను భయపెడతాయి. చలనం గుర్తించే లైట్లు, యాదృచ్ఛిక మెరుపు కాంతులు 50 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి. తాజాగా, అల్ట్రాసోనిక్ పరికరాలు (20-40 కిలోహెర్ట్జ్) 70 శాతం, బయో-అకౌస్టిక్ సిగ్నల్స్ (పందుల హెచ్చరిక శబ్దాలు) 65 శాతం నష్టాన్ని నివారిస్తాయి. డ్రమ్ములు, బాన్‌ఫైర్లు, ఫైర్ క్రాకర్లు సాధారణం. శిక్షణ పొందిన కుక్కలు 80 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి, కానీ ప్రమాదకరం.

### సమూహ చర్యలు, ఇతర పద్ధతులు:
నిమ్మ, మిరియాల ద్రావణాలు (100 గ్రాములు, 5 లీటర్ల నీరు) 45 శాతం, గంధక పదార్థాలు 40 శాతం నష్టాన్ని తగ్గిస్తాయి. గ్రామస్థాయిలో సమూహ ఫెన్సింగ్ 75 శాతం ఫలితాలనిస్తుంది. స్నేర్ ట్రాప్‌లు సురక్షితంగా వాడాలి. నీమ్, ఆవు పేడ మిశ్రమం (1:10) స్ప్రే, పంది కొవ్వు రిబ్బన్లు 50 శాతం ప్రభావం చూపుతాయి.

### ప్రభుత్వ సహాయం:
తెలంగాణ ప్రభుత్వం సోలార్ ఫెన్సింగ్, రిపెల్లెంట్లపై 50 శాతం సబ్సిడీ అందిస్తోంది. గ్రామ సమూహ ఫెన్సింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. రైతులు స్థానిక వ్యవసాయ కార్యాలయాలను సంప్రదించాలి. ఈ చర్యలతో 85-90 శాతం నష్టాన్ని నివారించవచ్చు.

### అడవి పందుల బెడద నుంచి పంటల రక్షణ:
రైతు సోదరులారా, అడవి పందులు మన పంటలను నాశనం చేస్తూ మన జీవనాధారాన్ని కబళిస్తున్నాయి. మక్క, వరి, వేరుశనగ, జొన్న, కూరగాయలు 20-80 శాతం వరకు నష్టపోతున్నాయి. మన కొడంగల్, సంగారెడ్డి, వికారాబాద్ ప్రాంతాల్లో ఈ సమస్య గుండెలు పిండేస్తోంది. మీ కష్టార్జితం ఇలా నాశనమవడం చూస్తుంటే నా హృదయం బరువెక్కుతోంది. ప్రభుత్వం నష్టపరిహారాలు, సబ్సిడీలతో సహాయిస్తోంది, కానీ మనం కలిసి చర్యలు తీసుకుంటే ఈ బెడదను అడ్డుకోవచ్చు. నేను, మండల వ్యవసాయ అధికారిణి జి. తులసి, మీకు తోడుగా ఉంటూ, సహజ, రసాయన, ఆధునిక పద్ధతులను సూచిస్తున్నాను. ప్రభుత్వ సబ్సిడీల కోసం స్థానిక కార్యాలయాలను సంప్రదించండి. మీ పంటలు కాపాడుకోండి, మనం కలిసి ఈ సవాలును గెలుస్తాం!



**జి. తులసి**
**మండల వ్యవసాయ అధికారిణి**
**కొడంగల్ మండలం**